మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి- మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం 2 జనవరి | 2018 | పేజీలు : 16



కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో న్యూ ఇయర్ వేడుకలు



8లో



భక్తుల బంగారం రాజన్న

- వేములవాడలో భక్తుల సందడి
- నామస్మరణలతో మార్మోగిన ఆలయం
- రేపటి నుంచి శివ దీక్షలు ప్రారంభం

వేములవాడ, జనవరి 1, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. కోరిన కొర్కెలు తీర్చే బంగారు రాజన్న పేరొందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం. భక్తుల అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని మిగతా 2లో...

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

251 మంది పట్టివేత

12 మంది మందుబాబులను పట్టుకున్న లేక్ పోలీసులు



2లో



కార్మికుల పొట్టగొడుతున్న కాంట్రాక్టర్లు

అధికారులదే ఇష్టారాజ్యం

రూ.23 వేలకు..

రూ.15వేలు చెల్లింపు

ఆర్కేపీ ఓసీపీలో

అధికార దాహం

16లో

భక్తుల బంగారం రాజన్న

వేములవాడ







(మొదటిపేజీ తరువాయి)

మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నామస్మరణలతో మార్మోగాయి. నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవుదినం కావడంతో భక్తులు వేకువ జామునే ధర్మగుండంలో స్నానాలచరించి స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో బారులు తీరారు. ముందుగా స్వామి వారికి ఎంతో ప్రతీకరమైన కోడెమొక్కును భక్తుల చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీస్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్నపూజలు, వ్రతాలు తదితర మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు పర్యవేక్షించారు.

–ఈ నెల 3నుండి శివ దీక్షలు



శ్రీరాజరాజేశ్వరస్వామి మండల శివదీక్షలు ఈ నెల 3న బుధవారం ప్రారంభం కానున్నాయని, దీక్షను స్వీకరించే వారు ఉదయం 5 గంటలకు స్వామి వారి కళాభవన్‌కు రావాలని గురుస్వాములు వాసాలమర్రి గోపి, తమ్మల భీమన్న తెలిపారు. అలాగే అర్ధమండల శివదీక్షలు ఈ నెల 22న సోమవారం వసంత పంచమి రోజున స్వీకరించాలని గురుస్వాములు తెలిపారు.





సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం




మానకొండూర్ (మనం న్యూస్): మండలకేంద్రంలో సోమవారం మండల టీఆర్ఎస్ నాయకులు స్థానిక పల్లెమీద బస్టాప్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ వినోద్‌కుమార్, మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం అనందంగా ఉందన్నారు. అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఎయంసీ చైర్మన్ నగేష్, మండలాధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు గోపాల్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, గోపు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణాచారి, వెంకటేష్, రామంచ ప్రవీణ్, నామాల శ్రీనివాస్, బ్రహ్మారెడ్డి, శంకర్, రత్నం, అనంతరెడ్డి, బొల్ల మురళి, రత్నం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ సీఐగా కోటేశ్వర్


మానకొండూర్ (మనం న్యూస్): మానకొండూర్ సీఐగా బిల్లా కోటేశ్వర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఇంద్రసేనారెడ్డి సీఐగా పదోన్నతి పొంది కరీంనగర్ ఎస్బీకి బదిలీ కాగా, గన్నేరువరం ఎస్ఐగా పనిచేసిన బిల్లా కోటేశ్వర్ పదోన్నతిపై మానకొండూర్ సీఐగా విధుల్లో చేరారు. స్టేషన్‌కు వచ్చిన సీఐకి సిబ్బంది స్వాగతం పలికారు. ఆనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. సమాజానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 251 మంది పట్టివేత





కరీంనగర్ బ్యూరో, మనం న్యూస్: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం తెల్లవారు జాము





వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 251 మంది మందుబాబులను పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో పట్టుబడ్డ వీరికి సోమవారం కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా 244 ద్విచక్ర వాహనాలు, ఏడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. మానేరు పరిసర ప్రాంతంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు లేక్ పోలీసులు తెలిపారు.





ఘనంగా ఇరుముడి ధారణ



ఇరుముడి దారణ చేస్తున్న గురుస్వామి



ఇరుముడి కార్యాక్రమానికి హాజరు అయిన భక్తులు, స్వాములు

బెజ్జూర్ జనవరి 01 మనం న్యూస్ :బెజ్జూర్ మండల కేంద్రంలోని రంగనాయక ఆలయ ప్రాంగణంలో సోమవారం అయ్యప్పల ఇరుముడి దారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత బిక్షపతి గురుస్వామి ఆద్వర్యంలో 18 మెట్ల పూజలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పిఠం వద్ద 25 మంది స్వాములకు ఇరుముడి దారణ చేశారు. ఇరుముడి దారణకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో పాటు, ఆయలంలో స్వామియో శరణం అయ్యప్ప అంటు శరణుగోశలతో ఆద్యాత్మికత సంతరించుకుంది. కాగజ్‌నగర్ నుండి ప్రత్యేక రైలులో శభరిమలకు భయలు దేరుతున్నట్లు స్వాములు తెలిపారు. అక్కడ ఇరుముడిని ఇప్పిన తర్వాత 41 రోజుల దీక్ష పూర్తి అవుతుందని తెలిపారు. ఇరుముడి సమయంలో వివిద గ్రామాల నుండి వచ్చిన భక్తులు ముడుపులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

టీఎన్జీవోల నూతన సంవత్సర సంబరాలు

జగిత్యాల టౌన్, జనవరి 01 (మనం న్యూస్)ః రాష్ట్ర సాధన ఉద్యమాల్లో తెలంగాణ ప్రజల వెన్నుదన్నుగా నిలిచిన ఉద్యోగ సంఘాల్లో టిఎన్జీవోల సంఘమే కీలక పాత్ర పోషించిందని, ఆ॰ంఘం 70వసంతాల వేడుకలను జనవరి 2018లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు టీ ఉద్యోగ జేఏసీ జిల్లా గౌవర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వెల్లడించారు.సోమవారం జిల్లా టిఎన్జీవో సంఘ భవనంలో 2018 నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ దివ్వల వివాహ వార్షికోత్సవ వేడుకలను సంఘ కార్యదర్శి ఆకుల సత్యం జన్మదిన వేడుకలతో పాటుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టి ఉద్యోగ ఐకాస నాయకులు హరి అశోక్ కుమార్‌ను సన్మానించారు.అంబేద్కర్, జయశంకర్, సర్ధార్ వల్లాబాయ్ పటేల్‌ల విగ్రహాలకు పూల మాళలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం టిఎన్జీవోల రాష్ట్ర సంఘం ఉద్యమాలపై నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సంబరాల్లో టి ఉద్యోగ ఐకాస నాయకులు, టిఎన్జీవోల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోగ శశిధర్, ఆకుల సత్యం, టింగో జిల్లా అద్యక్షుడు విజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నాగేందర్, సత్యనారాయణ, రవీందర్, రాజన్న, మొండయ్య, రాజేందర్‌రావు, వకీల్, కృష్ణ, జయలక్ష్మి, రాజేశ్వరి, శ్రావణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2018లోను జగిత్యాల జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం

జగిత్యాల టౌన్, జనవరి 01 (మనం న్యూస్)ః జగిత్యాల జిల్లా గడచిన ఏడాది కాలంలో ఎన్నో విజయాలు సాధించుటకు కృషిచేసి ఆదర్శ జిల్లాగా రెవెన్యూ శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు నిలిపారని, 2018లోను ఆదర్శ జిల్లాగా జగిత్యాల జిల్లాను నిలపడానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శరత్ కోరారు.సోమవారం 2018 నూతన సంవత్స రోజు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగు సర్వీసుల సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆద్వర్యంలో తహసీల్దార్‌లకు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు అధికారులతో పాటు అన్ని టిఎన్జీవోల సంఘాల వరితో కలసి జిల్లా కలెక్టర్ శరత్, జాయింట్ కలెక్టర్ రాజేశం, ఆర్డీఓ నరేందర్, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీలను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రెవెన్యూ ఉద్యోగులు సహకరించి జగిత్యాల జిల్లాను ఆదర్శంగా నిలపాలని, నిలుపుతారనే నమ్మకం ఉందన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకులు తదితురులు ఉన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు.

కొల్వాయి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో చోరీ



హుండీ పగల గొట్టిన దృశ్యం

బీర్‌పూర్, జనవరి 01 (మనం న్యూస్)ః మండలంలోని కొల్వాయి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో చోరీ జరిగింది.ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు ఆలయంలోని హుండీని ఆలయానికి సుమారు 100 గజాల దూరంలోకి తీసుకెళ్ళి హుండీ పగల గొట్టి నగదు దోచుకెళ్ళారు. డిసెంబర్ 31 కావడంతో దుండగులు ఇలాంటి సంఘటనలకు పాల్పడే అవకాశముందని భావించిన గ్రామ పంచాయతి అధికారులు ఆలయానికి గ్రామ సుంకరులను ముందస్తు ప్రణాళికతో కాపలా ఉంచారు.కాని ఛలి తీవ్రత అధికంగా ఉండడంతో కాపలాదారులు నిద్రలోకి జారుకోగానే దుండగులు తెగబడి ఆలయంలోని సీతమ్మ పుస్తెలు (అర తులం), హుండీని ఎత్తుకెళ్ళారు.పోయిన పుస్తెలు రూ. 15వేల రూపాయల విలువ ఉంటుందని పూజారి పేర్కొన్నారు.కాగా బీర్‌పూర్ ఎస్సై ఆరోగ్యం కేసు నమోదు చేసుకుని ధర్యప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.



సీతారామ చంద్ర స్వామి ఆలయం

సీఎం కేసీఆర్‌కు జడ్పీచైర్‌పర్సన్ శుభాకాంక్షలు



సీఎం కేసీఆర్‌కు నూతన సంవ్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జడ్పీ చైర్మన్ దంపతులు

కరీంనగర్ బ్యూరో, మనం న్యూస్:సీఎం కేసీఆర్‌కు కరీంనగర్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తుల ఉమ. రాజేందర్ దంపతులు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలోనూ.. జిల్లా అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేయాలని, తుల ఉమ సేవలను కొనియాడారు.

అదుపు తప్పితే అధోగతే



రోడ్డుపై తారు లేచిపోయి గుంతలు ఏర్పడిన దృశ్యం

వెల్గటూర్, జనవరి 01(మనం న్యూస్)ః వెల్గటూర్ మండలంలోని కరీంనగర్ మంచిర్యాలను కలిపే ప్రధాన రోడ్డుపై వేసిన తారు లేచి, రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారి ప్రయాణీకులకు నరకాన్ని చూపిస్తున్నాయి.రాత్రివేళల్లో ప్రయాణీకులు ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయే క్రమంలో గుంతల్లో అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతు న్నా అధికార యంత్రాంగం అటు వైపు చూసిన పాపాన పోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కరీంనగర్ నుండ మంచిర్యాల్ వైపు వెళ్ళే ప్రధాన రహాదారిపై తారు లేచిపోయి, గుంతలు తేలాయి. ఈ గుంతలు వాహనదారులకు ప్రమాదకరంగా మారి నరకం చూపిస్తున్నాయి. ప్రధాన రహదారి కావడం, ఈ రోడ్డుపై నిత్యం వాహనాలు రద్దీగా కదులుతుంటాయి. దీంతో ఈ రోడ్డుపై గుంతల మూలంగా పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే అవకాశాల లేకపోలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే బదులు, ముందస్తు చర్యలు చేపట్టి రోడ్లపై గుంతలను పూడ్చి వాహనదారులను ప్రమాదాల బారినుండి రక్షించాలని వాహనదారులు కోరుతున్నారు.

పువ్వు కావాలా ! ఐతే నన్నందుకో చూద్దాం...

– మనం న్యూస్, జగిత్యాల.

మండలంలోని పెంబట్ల గ్రామంలోని ఓ ఇంటిలో ఏపుగా పెరిగిన బంతి మొక్క



ఎస్ఐకి సన్మానం



1విఎండి2: ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

చందుర్తి, జనవరి 1, మనం న్యూస్‌: చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మల్లేశం గౌడ్‌ను సోమవారం చందుర్తి మండలం సనుగుల గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రత పరిరక్షణకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. గ్రామాల్లోని దొంగతనాలు, అసాంఘీకశక్తుల కదలికలు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జవ్వాజి నాగరాజు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ ఏగోలపు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఎగోలపు అంజయ్యగౌడ్, బొల్లిపల్లి మధు, నేరెళ్ల రాజు, ఎగోలపు ప్రభాకర్‌గౌడ్, ముస్కెపు ముత్తయ్య, పర్శరాములు, నాగయ్యగౌడ్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

– ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కోనరావుపేట, డిసెంబర్ 1 (మనం న్యూస్):మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంత్సర వేడుకులను ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా అందరు సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా నిమ్మపల్లిలో వృద్దుల సంఘం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోని, కొత్త సంవత్సర శుభంకాక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా ఆలయాల్లో నూతన సంవత్సరం పురస్కరించుకోని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు సమర్పించుకున్నారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటికిటలాడాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

అనాధా ఆశ్రమంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జమ్మికుంట –మనంన్యూస్ (జనవరి 1): మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని అనాధ ఆశ్రమంలోని పిల్లలతో కలిసి టిఆర్ఎస్ నాయకుడు అంబాల రజినికాంత్ నూతనసంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్‌కట్ చేసి పిల్లలకు స్వీట్లు,పండ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా రజినికాంత్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం వల్ల పిల్లల్ని సంతోష పరిచినవారమవుతామని ఆయన తెలిపారు. ఈ నూతన సంవత్సరం లో అందరికి మంచి జరుగాలని ఆయన భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గూడెపు పద్మ రవిందర్, శ్రీనివాస్, ఆదిత్య,వెంకన్న, లీల, రాంచంద్రం, నరేందర్, మహేష్, యండి,హమీద్ తదితరులు ఉన్నారు.

వోపా క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాల టౌన్, జనవరి 01 (మనం న్యూస్): విశ్వబ్రహ్మణ అఫీషియల్స్, ప్రొపెషనల్స్ అసోషియేషన్ జగిత్యాల 2018 క్యాలండర్‌ను జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ డా।। ఎ. శరత్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ బి. రాజేశం, వోపాజిల్లా అధ్యక్షులు దురిశేటి వెంకటేశ్వరాచారి, ప్రధాన కార్యదిర్శి నూనె రాఘవ చారి, ఆర్థిక కార్యదర్శి తోగటి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు తొగిటి గంగాధర్, ఉపాధ్యక్షులు రాజగంగారాం, శ్రీనివాస్, కార్యదర్శి వెంకటాద్రి, శ్రీనివాస్, మనోహరాచారి, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

చందుర్తి, జనవరి 1, మనం న్యూస్‌: గ్రామీణ ప్రాంతంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని చందుర్తి సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ అన్నారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలోని జొన్నకుంటు ప్రాంతంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాల ఏర్పాటుకు భూమి చేసి సోమవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి , రుద్రంగి మండలాల్లో అన్ని గ్రామాల్లోని వ్యవసాయ రంగంతో పాటు గృహా అవసరాలకు విద్యుత్‌ను అందించేందుకు కృషిచేస్తామన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంద్ర లక్ష్మణ్‌రావు, వైస్‌ఎంపిపి రాజేశ్వర్‌రావు, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, భక్తర్, కుంటయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



1విఎండి1: విద్యుత్ పనులను ప్రారంభిస్తున్న అల్లాడి రమేష్

సీపీఎం జిల్లా కార్యదర్శిగా గీట్ల ముకుందరెడ్డి



01వీయండీ13(ఎ) నిమ్మపల్లిలో కేకు కట్ చేస్తున్న సర్పంచ్ గోవర్ధన్

జమ్మికుంట –మనంన్యూస్ (జనవరి 1): కరీంనగర్ జిల్లా సిపిఎం జిల్లా కమిటి కార్యదర్శిగా గీట్ల ముకుందరెడ్డి ని ఆ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు ఎస్ .వీరయ్య ఆధ్వర్యంలో మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ సిపిఎం జిల్లా 8వ మహాసభలు పట్టణంలని సుకోల్‌సేన్ ప్రాంగణంలో డిసెంబర్ 30,31 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ మహాసభల చివరి రోజున పార్టీ ప్రతినిధులు జిల్లా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా వర్ణవెంకట్‌రెడ్డి ,మర్రి వెంకటస్వామి,జిల్లా కమిటి సభ్యులుగా మిల్కూరి వాసుదేవారెడ్డి, బండారి శేఖర్, గుడికందుల సత్యం, బీమాసాహేబ్, సుంకరి సంపత్, వెలమారెడ్డి రాజిరెడ్డి, మాడిశెట్టి భాగ్యలక్ష్మి, వరాల రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ జమ్మికుంటలో రెండు రోజులపాటు సిపిఎం మహాసభల్లో చర్చించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు పోరాటం,ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. జిల్లాలోని రైతాంగ సమస్య ప్రధానంగా సాగునీరు అందించాలని ,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తీర్మాణించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ,వ్యవసాయ అనుబంద కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే సమానపనికి సమానవేతనం , కనీస వేతనం 18వేల రూపాయలు ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. అర్హులందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ,దళితులకు 3 ఎకరాల భూపంపిణీ చేయాలని అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 5వేల రూపాయల పించన్ ప్రకటించాలని తీర్మాణించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఉధ్యమ కర్తవ్యాల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ప్రజలతో మమేకం అయి ఆందోళన ,పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మిల్కూరి వాసుదేవారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి కొప్పుల శంకర్ నాయకులు తదితరులు ఉన్నారు.

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



భక్తులతో సందడిగా మారిన పెంబట్ల దుబ్బరాజన్న ఆలయం

జగిత్యాల, జనవరి 01(మనం న్యూస్): జిల్లాలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం, పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి ఆలయం, బీర్‌పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం, కోరుట్ల సాయిబాబా,



మెట్‌పల్లి గట్టు ఆంజనేయ స్వామి ఆలయాలు సోమవారం, ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులతో కిట కిట లాడాయి. ఆలయాలలో ఈ సందర్భంగా స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుదూర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుని నూతన సంవత్సరంలో తమను చల్లంగా చూడాలంటూ, చేపట్టిన పనులు సకాలంలో పూర్తికావాలని వేడుకున్నారు.తమ ఇష్టదైవాలకు అభిషేకాలు, అర్చనలు,



కోడె మొక్కులు, కుంపటి గజాహలం, నిలువెత్తు బంగారం, తలనీలాలు సమర్పించుకున్నారు.



క్రైస్తవుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



కేక్ కట్ చేస్తున్న తుమ్మేటి సమ్మిరెడ్డి

హుజూరాబాద్, మనంన్యూస్ ఃక్రైస్తవుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హాయాంలోని అన్ని మతాలు, కులాల అభివృద్ధి జరిగిందని అన్నారు. క్రైస్తవులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని పేర్కొన్నారు. కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఆకుల సదానందం, క్రైస్తవులు గూడెపు రవీందర్, రవికుమార్, ప్రభావతి, మునిగంటి రత్నం, పుష్ప, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, సొల్లు దశరథం, ఎర్ర రమేష్, మేకల రాంచంద్రం, దుబాసి బాబు, దిడ్డి రాము, పూదరి శివగౌడ్, సిలివేరు శ్రీకాంత్, బొల్లి వెంకటేశ్, కొల్లూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుల నియమాకాలు

హుజూరాబాద్, మనంన్యూస్ ఃకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మేకల రాంచంద్రంను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఉప్పరి రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ... రాంచంద్రం పార్టీ బలోపేతానికి చేస్తున్న గుర్తించిన అధిష్టానం తనను ఈ పదవిలో నియమించిందన్నారు. పార్టీ పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, టిపిసిసి అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి, సొల్లు దశరథంలకు రాంచంద్రం కృతజ్ఞతలు తెలిపారు. రాంచంద్రం నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు కోయల్‌కార్ బాలాజీ, ఎంఎ సలీం, గుడ్డెల్లుల రవి, క్యాస రమేష్, ఆలేటి శ్రీనివాస్, ఎర్ర రమేష్, రాపర్తి అంజి, కోడెం నర్సింగం, షఫీ, అప్పాల రఘుపతి, పసుల రమేష్, చౌడమల్ల నారాయణ, ముస్తఫాఖాన్, గొట్టె రవీందర్‌లు హర్షం వ్యక్తం చేశారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న తుమ్మేటి సమ్మిరెడ్డి

హుజూరాబాద్‌లో...



నియామక పత్రాన్ని అందజేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పరి రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు పాడి కౌశిక్‌రెడ్డి పట్టణంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఈ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ... శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించే ఈ పదవిలో నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు నేరేళ్ళ మహేందర్, కాజీపేట శ్రీనివాస్, సందమల్ల బాబు, మాజీ సర్పంచ్ కేతిరి రాజిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొలిపాక శంకర్, నాయకులు కొలిపాక సమ్మయ్య, కోడం నర్సింగం, వెంకటస్వామి, గ్రామ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పంజాల రాజయ్య, చెవూరి ప్రభాకర్, కొండాల్‌రెడ్డి, పంజాల బుచ్చయ్య, క్రాంతి కుమార్, దాసరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వొడితెల విశ్వనాథరావు మృతి

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ ఃమాజీ ఎంపి స్వర్గీయ రాజేశ్వర్‌రావు, ఎంపి కెప్టెన్ లక్ష్మీకాంతరావుల సోదరుడు డాక్టర్ వొడితెల విశ్వనాథరావు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన వొడితెల విశ్వనాథరావు అమెరికాలో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. విశ్వనాథరావు వరంగల్ జిల్లా కాజీపేటలో ప్రముఖ వైద్యుడు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



మృతి చెందిన వొడితెల విశ్వనాథ్‌రావు (ఫైల్)

జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీలో పలువురికి స్థానం

జమ్మికుంట -మనంన్యూస్ (జనవరి 1)ః జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు ఉప్పరి రవి సమక్షంలో హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురి కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటిలో స్థానం కల్పిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేశారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు బిట్ల తిరుపతి తెలిపారు.స్థానం పొందిన వారిలో కాగిత శ్రీనివాస్ ఎస్సీ సెల్ కమిటి జిల్లా కన్వీనర్ గా ,బిట్ల తిరుపతి కమిటి జిల్లా కార్యదర్శి గా, రాంచందర్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

కేసీఆర్‌కు క్షీరాభిషేకం



గన్నేరువరం జనవరి 01మనం న్యూస్: రైతులకు వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా అమలు చేసినందుకు కెసిఆర్ చిత్రపటానికి గన్నేరువరం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ జువ్వాడి మన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయకమిటి అధ్యక్షుడు బోడ మాధవరెడ్డి, రైతు సమన్వయకమిటి గ్రామశాఖ అధ్యక్షుడు కాంతాల కిషన్‌రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ గొల్లపెల్లి రవి,ఎఎమ్‌సి వైస్ చైర్మన్ న్యాత సుధాకర్, మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామాజి పేటలో విద్యార్థుల ర్యాలీ

రాయికల్, జనవరి 01 (మనం న్యూస్)ః మండలంలోని రామాజీపేట గ్రామంలో సోమవారం జగిత్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పచ్చదనం, పరిశుభ్రత, మొక్కల సంరక్షణ గూర్చి గ్రామస్తులకు అవగాహణ కల్పించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వాసర రవి, విద్యార్థినీ విద్యార్థులు, అద్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 1, మనం న్యూసః నూతన సంవత్సరం సందర్బంగా పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్‌కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుల, కార్యకర్తలు, ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

మానసిక వికలాంగులకు చేయూత

మంచిర్యాల ప్రతినిధి, జనవరి, మనం న్యూస్ : మంచిర్యాలలోని గర్మిళ్ళ కాలేజీ రోడ్డులో సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీలక్ష్మీ గణపతి లైట్‌మోటార్స్ వెహికల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ మానసిక వికలాంగులకు పునరావాస కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ మేదరి కిరణ్ కుమార్ ఈ కార్యక్రమ నిర్వహణ నిమిత్తం 10 వేల



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



చెక్కును అందజేస్తున్న దృశ్యం

రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, అధ్యక్షులు వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి అబ్బుల్ సైద్, కోశాధికారి ఆకుల శ్రీధర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శ్రీలక్ష్మీ గణపతిలైట్‌మోటార్స్ వెహికల్ డ్రైవర్స్అసోసియేషన్ మంచిర్యాలల సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

యువకుని దుర్మరణం

- నూతన సంవత్సర వేడుకల్లో విషాదం
- అదుపు తప్పి కాలువలో పట్టమోటార్ సైకిల్

రామకృష్ణాపూర్, జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు రామకృష్ణాపూర్‌లో విషాదం నింపాయి. తన సన్నిహితులకు విషెస్ చెప్పేందుకు ఇంటి నుండి బయటకు వెళ్ళిన యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయాడు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన ఈ సంఘటన ఆర్కే-1 ప్రాంతంలో విషాదం నింపింది. అల్లూరి సీతారామరాజు నగర్‌కు చెందిన మేకల స్వామి(22) ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలై ఆసుపత్రికి తీసుకవెళ్ళేలోపే చనిపోయాడు. స్వామి తనమిత్రుడు పెంటసాగర్‌తో కలిసి ఆర్కే-1 వైపు వెళ్ళి వస్తుండగా జోడు పంపుల ఏరియాలోని ఓ బస్తిలో మలుపు తీసుకునే క్రమంలో తన భారీ మోటర్‌సైకిల్ అదుపు తప్పి ప్రక్కనే ఉన్న మురికి కాలువలో పడిపోయింది. డ్రైవింగ్ చేస్తున్న స్వామి తలకిందులుగా కాలువలో పడడంతో తలకు



మృతిచెందిన స్వామి





ప్రమాదం జరిగిన అనంతరం స్వామి దృశ్యం

తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి లింగయ్య కొద్దికాలం క్రితం చనిపోయాడు. కాగా గాయాలపాలైన సాగర్ చికిత్స పొందుతున్నారని, ఈ మేరకు కేసు నమోదుచేశామని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

నేతకాని గ్రామ కమిటీ ఎన్నిక

జైపూర్, జనవరి 1, మనం న్యూస్ : తెలంగాణ నేతకాని మహార్ కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ గోమాస ఆదేశానుసారం సోమవారం జైపూర్ మండలంలోని నర్సింగాపూర్ (ఎస్) గ్రామంలో మండల అధ్యక్షులు జె.రాజమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు టి.నాగరాజు ఆధ్వర్యంలో మండల కమిటని వేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తన జాతి వివక్షకు గురి అవుతుందని, ఇతర కులాల చేతుల్లో అనగదొక్క బడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన జాతిని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చేసే ఉద్దేశంతోనే మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు వేసి జాతిని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమ అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా టి.రాజేష్, ప్రధాన కార్యదర్శిగా చిన్న లింగయ్య, ఉపాధ్యక్షులుగా సాయికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజేష్, జె.రవి, ఆర్.రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంచిర్యాల, జనవరి 1, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఉదయం 4గంటల నుండే మహిళల తమ ఇంటి ముగ్గులను అలంకరిస్తు జరుపు కున్నారు. పట్టణంలో ఉదయం నాలుగు గంటల నుండే మహిళల సందడి మొదలైంది. చిన్నలు, పెద్దలు తమ ఇంటి ముందు ముగ్గులను రంగు, రంగులతో అలంకరి ంచారు. నూతన సంవత్స రం 2018ని ఆహ్వానిస్తూ ఇంటి ముందర ముగ్గులు వేస్తూ కనిపించారు. కొందరు భక్తులు ఉదయం గోదావరి పుణ్య స్నానాలకు వెళ్ళారు. మిఠాయిలతో పిండి వంటలు చేసి సంబరాలు జరుపుకున్నారు.అదే విధంగా నూతన సంవత్సరం సందర్భంగా ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళల దృశ్యం

చదువుతోనే దేనినైనా సాధించవచ్చు

- ఏసిపి వెంకటేశ్వర్‌బాబు

జన్నారం, జనవరి 1, మనం న్యూస్ : కష్టపడి చదివితే దేనినైన సాధించవచ్చునని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసిపి వెంకట్వేర్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని పుట్టిగూడ గ్రామంలో గిరిజనులకు అవగాహన సదస్సునిర్వహించారు. ప్రభుత్వం పేద ప్రజల కొరకు వసతి గృహాలు, ఉచిత విద్యాతో పాటు మరేన్నో సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలను ఎలగైన బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. కష్టపడి చదివితే ఉన్నత స్థానంకు చేరుకోవచ్చని గ్రామంలోని విద్యార్థులకు సూచించారు. అనవసర పుకార్లును నమ్మవద్దని అందరు అన్నదమ్ముల్లాగా కలిసి మెలసి ఉండాలని కోరారు. పిల్లలను చదువువైపు మళ్లించాలని బాల్య వివాహాలు చేయవద్దని గ్రామ పెద్దలకు సూచించారు. ఏ సమస్య ఉన్న పరిష్కారం దొరుకుతుందని శాంతి యుత మార్గంలో సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సిఐ ప్రతాప్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసిపి వెంకటేశ్వర్‌బాబు

నూతన గనులతో ఏరియాకు ఉజ్వల భవిష్యత్తు

● గత ఏడాది కన్నా మెరుగైన ఉత్పత్తి ● ఏరియా జియం రాఘవులు


మాట్లాడుతున్న జియం రాఘవులు



క్యాలంర్ ఆవిష్కరిస్తున్న జియం రాఘవులు

మందమర్రి, జనవరి 1 మనం న్యూస్ : ఈ ఏడాది నూతన గనులతోమందమర్రి ఏరియాకు ఉజ్వల భవిష్యత్తు ఉందని గత సంవత్సరం అనుకున్న ఉత్పత్తి లక్ష్యాలను సాదించినప్పడికి వార్శిక ఉత్పత్తిని సాదించటంలో కొంత వెనుకబడ్డామని 2017-18 సంవత్సరంలో సంస్ద నిర్దేశించిన ఉత్పత్తిని సాదించగలమని మందమర్రి ఏరియా జియం రాఘవులు ధీమ వ్యక్తంచేశారు.సోమవారం జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జియం రాఘవులు మాట్లాడుతు మందమర్రి ఏరియాలో నిర్ధేశిత ఉత్పత్తి లక్షా ్యల్లో బాగంగా గడిచిన డిసెంబర్ మాసంలో భూగర్బ గనుల ద్వార 61శాతం,ఉపరి తల గనుల ద్వారా 67శాతం ఉత్పత్తి సాధించిందని ఏరియా మొత్తంగా 66శాతం ఉత్పత్తి సాధించిందని ఆయన పేర్కొన్నారు.కెకె1 గని 17000 టన్నుల బోగ్గు ఉత్పత్తి లక్షా ్యనికి గాను 18786 సాధించి 111శాతం సాధించిందని అలాగే కెకె 5గని 20400 ఉత్పత్తికి గాను 20934 టన్నుల ఉత్పత్తి సాధించి 103శాతంలో ఉందని,ఆర్‌కె1ఎ గని 17000గాను 14945 టన్నులు సాధించి 88శాతం గాను కాసిపేట గని 35800లకు గాను 18959 టన్నులు సాధించి 53శాతంలో ఉందని శాంతిఖని గని 30600గాను 6903 ఉత్పత్తి సాధించి 23శాతంతో ఉందని తెలిపారు.ఉపరితల గనుల ద్వార రామక్రిష్ణపూర్ ఓసి 240000 టన్నుల ఉత్పత్తి లక్షా ్యనికి గాను 118918 టన్నుల ఉత్పత్తి సాధించిందని నూతనంగా కెకె ఓసి 127000గాను 127007టన్నుల ఉత్పత్తి సాధించి వంద శాతం ఉత్పత్తి సాధించిదని ఆయన వెల్లడించారు.కెకె1,కెకె5,కెకె ఓసిలు వంద శాతం ఉత్పత్తి సాధించి నిర్ధేశిత ఉత్నత్తికి బాటలు వేసాయని కెకె గ్రూప్ అధికారులను,రార్మికులను ఆయన అభినందించారు.గత మాసం కంటే డిసెంబర్ మాసంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించామని కార్మికులు అదే లక్ష్యంతో జనవరి మాసంలో వంద శాతం ఉత్పత్తి సాధించి సంస్థ మనుగడకు తోడ్పాడలని ఆయన సూచించారు.నూతనంగా ఏర్పాటు చేస్తున్నా కాసిపేట-2గని,శ్రావణ్ పల్లి ఓసిల ద్వార ఏరియాకు ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సంస్థ నూతన క్యాలండర్ ఆవిష్కా రించి కార్మికులకు,అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం వేంకటేశ్వర్లు,కెకె ప్రాజెక్టు అధికారి రామ్మూర్తి.డిజియం (పర్సనల్)గోవిందరాజు,డివైజియం వర్క్‌షాప్ సుబ్రహ్మణ్యం,సివిల్ రాజశేఖర్,ఐఈడి రాజన్న,వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

● కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శూభకంక్షలు తెలిపిన సీపీ

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ ః రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యలయంలోసోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్‌ను కలసి మర్యదపూర్వకంగా పుష్పగుచ్చలతో నూతన సంవత్సర శూభకంక్షలను తెలిపారు. ఆనంతరం కమిషనరేట్ కార్యలయంలో కేక్ ను కట్ చేసారు. ఈ సందర్భంగా రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ మాట్లాడుతూ....2018 నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అనుకున్న విజయాలు సాధించాలని కోరారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను నియంత్రిస్తు ప్రజలకు మరింత చెరువకావాలని పోలీస్ అధికారులకు సూచించారు. మిషన్ 2018 ఫ్రేండ్లీ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు నిర్ధేశించుకున్న లక్షా ్యలను చేరుకోవాలని, అధికారులు సిబ్బంది సమీష్టిగా పనిచేసి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు కిర్తి ప్రతిష్టలు పెంచాలని తెలిపారు. అలాగే ప్రజలతో మంచి సంబందాలు పెంచుకోవాలని, కిందిస్థాయి సిబ్బంది కానిస్టేబుల్స్ మంచిగా ప్రవ ర్తించాలని వారికి మనసికంగా దైర్యం కల్పించాలని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలతో మంచి సంబందలను కలిగి ఉండాలని పిర్యాదు చేసి వారి సమస్యలను పరిష్కారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


సీపీకి కేక్‌ను తినిపిస్తున్న దృశ్యం

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

● ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారయణ


కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ ః ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారయణ అన్నారు. సోమవారం

టీఆర్ఎస్ కార్పోరేషన్ డిప్యూటి ప్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖని గౌతమినగర్‌లోని ఆర్టీసి చైర్మన్ నివాసంలో నిర్వహించిన నూతన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ర్టీసి చైర్మన్ హజరై కేక్ కట్ చేసి టీఆర్ఎస్ శ్రేణులకు పంపిణి చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో అందిరికి విజయాలు కలగాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసువేళ్లాలని సూచించారు. అంతే కాకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్ది మరిన్ని పథకాలను అందుబాటులోకి తీసుకస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వై నాయకులు సోమారపు అరుణ్‌కుమార్, కో ఆర్టినేటర్ గుంపుల ఓదెలు, కార్పోరేటర్ దాసరి సావిత్రి, అధికార ప్రతినిధి సిహెచ్ మోగిళి, మంచికంట్ల బిక్షపతి, నీరటి శ్రీనివాస్, రామరావు, మల్లేషం, అనిల్‌యాదవ్, నగూనురి రాజు, కిషన్‌రావు, రాజ్‌కుమార్, అజీం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన మేళా


విజ్ఞాన మేళ

జన్నారం, జనవరి 1, మనం న్యూస్ : మండలంలోని రేండ్లగూడగ్రామంలో సోమవారం స్లేట్ స్కూల్ ఆధ్వర్యంలో విజ్ఞాన మేళాను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన తెలంగాణ సచివాలయం, సాగు నీరు, పంట పొలాలకు సంబంధించిన ప్రతిమలు వాటి పన విధానాన్ని మేళకు వచ్చిన ప్రజలకు విద్యార్థులు వివరించారు. విద్యార్థులు పేపర్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులతో తయారు చేసిన ప్రతిమలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ మేళను ఆదిలాబాద్ మాజీ ఎంపీ టిఆర్ఎస్ నాయకులు రాథోడ్ రమేష్ సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎనుగుశ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జీవి విజయ్‌కుమార్‌రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రజకుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్



గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ ః రజకుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కులబందవులు అందరు ముందుకు వచ్చి కలసి కట్టుగా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు. సోమవారం గోదావరిఖని పాత మున్సిపాల్ కార్యలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ... గత సర్వసభ్య సమావేశంలో నిర్ణయించిన విధంగా పెంచిన లాండ్రీషాప్ ధరల పట్టికల కార్డును అవిష్కరించారు. ఇప్పుడే రజక సంఘం అభివృద్ది దిశగా పయనిస్తుందని దినికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. సంఘం అభివృద్దికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రామగుండం కార్పోరేషన్ లాండ్రీ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు బండి లక్ష్మణ్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడి ఆగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు నగునురి రాజు, రాజేషం, జనగామ సాయిలు, కనకయ్య, వేవయ్య, సమ్మయ్య, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ...

గన్నేరువరం జనవరి 01మనం న్యూస్: గన్నేరువరం మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వెంకటసాయికిరణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా శూభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎబి మ్మదన్, క్యాషియర్ రంగారెడ్డి, ఉప సర్పంచ్ తేల్ల సంతోష్,నాగార్జున చారి,బూర రామకృ ష్ణ,గౌతమ్ తదిత రులు పాల్గొన్నారు.



కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో

న్యూ ఇయర్ వేడుకలు

















కరీంనగర్ బ్యూరో, న్యూస్: కరీంనగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి, జిల్లాలో ఉన్న తస్థాయి అధి కారులు, ప్ర భుత్వ ఉద్యో గులు, వి విధ రాజ కీయ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు వేర్వేరుగా కలిచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమషనర్ విబి కమలాసన్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ సర్దార్ రవిందర్ సింగ్, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ శశాంక , జాయింట్ బద్రి శ్రీనివాస్, ఆర్.డి.ఓ రాజాగౌడ్, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందజేసిన వారిలో ఉన్నారు.

గ్రామాల్లో జోరుగా రియల్‌ఎస్టేట్ దందాలు



రుద్రంగిలో అనుమతులు లేకుండా వెలసిన భూములు

-అనుమతిలేకుండా ప్లాట్ల విక్రయాలు

-ప్రభుత్వ ఆదాయానికి గండి

-చోద్యం చూస్తున్న అధికారులు

వేములవాడ, జనవరి 1, మనం న్యూస్: పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ (భూదందా) గ్రామీణ ప్రాంతాలకు విస్తరించింది. నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి మండలంలో కొంతమంది వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ప్రభుత్వ అనుమతిలేకుండా ప్లాట్లుగా మార్చి భూదందాను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించే వివిధ రకాల పన్నులను చెల్లించకుండా కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తూ లక్ష లాది రూపాలయను ఆర్జిస్తున్నారు. వేములవాడ, సిరిసిల్ల పట్టణాలకు ధీటుగా వ్యాపారాన్ని నిర్వహిస్తూ భూముల ధరలను పెంచుతున్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఎల్లమ్మ ఆలయం వెనక, ఇందిరాచౌక్ సమీపంలో ఇటీవల వ్యవ సాయ భూములను కొంతమంది బడా వ్యాపారులు, గల్ఫ్ ఏజేంట్లు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. గుంటకు 5 నుండి 10 లక్షల వరకు ధరను నిర్ణయించి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయితీ, రెవెన్యూ అనుమతులు లేకుండానే ఈ వ్యాపారాన్ని కొనసా గిస్తున్నారు. రుద్రంగిలో గజానికి 1000 నుండి 1500 వరకు ఉన్న ధరను వ్యాపారులు ఒక్కసారిగా గజానికి 8 వేల నుండి 10 వేల వరకు పెంచారు. ఇందిరాచౌక్‌లో కమర్షియల్ పేరిట దుకాణాలు, షెటర్ల పేరిట ప్లాట్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క షెటర్‌కు 9 లక్షల 50 వేలకు నిర్ణయించారు. దీంతో గ్రామాల్లో సామాన్యులు భూమి కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. గ్రామాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం అనుమతి లేకుండా కొనసాగుతున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడం వెనక మతలబు ఏమిటని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని చేసే ముందు ఎకరాకు 4 గుంటల స్థలాన్ని గ్రామపంచాయితీ పేరిట రిజిస్ట్రేషన్ చేసి లేఅవుట్ తీసుకోవాలి, అలాగే వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చడానికి రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకొని నాలా కన్వర్షన్ ఫీజు చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికి ఇవేమీ పట్ట నట్లుగా అక్రమార్కులు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. రుద్రంగి నూతన మం డలంగా ఏర్పడడంతో గ్రామంలో విచ్చలవిడిగా రియల్‌ఎస్టేట్ వ్యాపారం కొన సాగుతుంది. రుద్రంగి మండలంతో పాటు చందుర్తి మండలంలో పలు గ్రామా ల్లో కూడా వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కొంతమంది అక్రమంగా సంపాదించిన డబ్బులను రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో వెచ్చించి వ్యాపారాన్ని



కొనసాగిస్తున్నారు. ఏదిఏమైనా బడా బాబుల రియల్‌దందాతో మధ్యతరగతి ప్రజలపై భారం పడు తుంది. ఇప్పటికైనా గ్రామపంచాయితీ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్దంగా కొనసాగిస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం
పంచాయితీ కార్యదర్శి నరేష్

నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి మండలంలో ఏర్పాటుచేసే రియల్‌ఎస్టేట్ వ్యాపారులు గ్రామపంచాయితీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, గ్రామపంచాయితీకి ఎలాంటి లేఅవుట్ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇట్టి వ్యాపారులపై చర్యలు తీసుకొని హద్దురాళ్లను తొలగిస్తామని ఆయన తెలిపారు. గ్రామపంచాయితీకి చెల్లించే రుసుమును చెల్లిండంతో పాటు 30 ఫిట్ల ప్రధాన రోడ్డును కేటాయించాలన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న రియల్టర్లపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రలు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణరావు



.... మహేందర్‌రెడ్డి



మనం మార్గం



తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
   1) స్టాలిన్ 2) లెనిన్
   3) మావోట్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
   1) గురు తేజ్‌బహదూర్
   2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
   4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
   1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
   2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
   3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
   4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1881 2) 1882
   3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
   1) 1752 2) 1754
   3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) వెలగా వెంకటప్పయ్య
   3) రావిచెట్టు రంగారావు
   4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
   1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
   2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
   3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
   4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
   1) మాదాల వీరభద్రరావు
   2) చిలుకూరి వీరభద్రరావు
   3) న్యాయపతి రాఘవరావు
   4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1908 2) 1910
   3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
    1) 1858 2) 1859
    3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
    1) తెనాలి 2) నూజివీడు
    3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
    1) అహ్మదాబాద్ 2) చంపారన్
    3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
    1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
    3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
    4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా భిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
    1) సామ్ బిసాయ్ 2) సేవారాం
    3) చిత్తుర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
    1) పుణె 2) నాగ్‌పూర్
    3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
    1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
    3) డ్యూక్ ఆఫ్ కానాట్
    4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
    1) 1928 మార్చి 23
    2) 1928 ఏప్రిల్ 16
    3) 1929 సెప్టెంబర్ 13
    4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
    1) మినూమసానీ
    2) జయప్రకాశ్ నారాయణ్
    3) అచ్యుత్ పట్వర్థన్
    4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
    1) పొణకా కనకమ్మ
    2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
    3) డొక్క సీతమ్మ
    4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రాజేంద్ర సింహాజీ - ఆపరేషన్ పోలో
    2) బట్లర్ కమిటీ - 1927
    3) సూర్యసేన్ - మాస్టర్ దా
    4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
    1) 1601 2) 1602
    3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
    1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
    3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేళీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
    1) రెండో అక్బర్ 2) షా ఆలం
    3) మహ్మద్ షా
    4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
    1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
    3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
    4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

    1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
    3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
    1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
    1) ప్రాణకా కనకమ్మ
    2) భారతీదేవి రంగా
    3) దువ్వూరి సుబ్బమ్మ
    4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
    1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
    2) రామకృష్ణ మిషన్ - బేలూరు
    3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
    4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
    1) డబ్ల్యూసీ బెనర్జీ
    2) మదన్‌మోహన్ మాలవ్య
    3) విఠల్‌బాయ్ పటేల్
    4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
    1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
    3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
    1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
    2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
    3) అల్లూరి సీతారామరాజు మరణం
    4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
    1) లాలాలజపతిరాయ్
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) జార్జియూల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
    1) 1910 2) 1911
    3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
    1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
    2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
    4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
    1) విఠలాలయం 2) పద్మమహల్
    3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
    1) శాంతిస్వరూప్ భట్నాగర్
    2) జమ్నాలాల్ బజాజ్
    3) ప్రఫుల్ల చంద్రరాయ్
    4) అశుతోశ్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
    1) నికోలాయ్ మనుక్సి
    2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
    4) నికోలాకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
    1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
    2) జాతీయ సమైక్యత దినోత్సవం
    3) ప్రజాస్వామ పరిరక్షణ దినం
    4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
    1) బాలగంగాధర్ తిలక్
    2) మహాదేవ గోవింద రనడె
    3) డబ్ల్యూసీ బెనర్జీ
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
    1) కాశీనాథుని నాగేశ్వరరావు
    2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    3) రాయప్రోలు సుబ్బారావు
    4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
    1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
    3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    4) కార్నేలియా సోరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
    1) 1946 ఆగస్టు 18
    2) 1945 అక్టోబర్ 18
    3) 1945 ఆగస్టు 18
    4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
    1) మద్రాస్ 2) బెంగళూరు
    3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1939 2) 1941
    3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
    1) యోగా దినోత్సవం
    2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
    3) కార్మిక దినోత్సవం
    4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
    1) బిపిన్ చంద్రపాల్
    2) బాలగంగాధర్ తిలక్
    3) లాలాలజపతిరాయ్
    4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
    1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
    3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
    1) 1946 జూలై 4
    2) 1946 ఆగస్టు 14
    3) 1946 సెప్టెంబర్ 16
    4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
    1) బనియా 2) తలవరి
    3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాటలు రాసిందెవరు?
    1) రావి నారాయణరెడ్డి
    2) చంద్ర రాజేశ్వరరావు
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
    1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
    3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
    1) వరంగల్ జైలు
    2) మామనూర్ జైలు
    3) నిజామాబాద్ జైలు
    4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
    1) మీర్ మహబూబ్ అలీఖాన్
    2) సికిందర్ జా
    3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
    1) 1901 2) 1902
    3) 1903 4) 1904

సమాధానాలు

1) 2;	2) 3;	3) 4;	4)2;	5)1;
6) 2;	7) 3;	8) 3;	9) 4;	10) 3;
11) 1;	12)1;	13) 4;	14) 2;	15) 1;
16) 3;	17) 3;	18) 2;	19) 4;	20)4;
21) 3;	22) 2;	23) 3;	24) 2;	25) 3;
26) 4;	27) 1;	28) 4;	29)2 ;	30) 4;
31) 2;	32) 2;	33) 1;	34) 1;	35) 4;
36) 2;	37) 4;	38) 1;	39) 3;	40)4;
41) 2;	42) 4;	43) 3;	44) 1;	45)1;
46) 4;	47) 3;	48) 2;	49)1;	50) 4;
51) 3;	52) 1;	53) 2;	54)1;	55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లిష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

నూతన సంవత్సర వేడుకల్లో ఘర్షణ

- మద్యం మత్తులో ఇద్దరు యువకుల హల్‌చల్
- యువకుడి పరిస్థితి విషమం..కరీంనగర్‌కు తరలింపు

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ : నూతన సంవత్సర వేడుకల్లో మద్యం మత్తులో కొందరు యువకులు మరో యువకుడిపై దాడి చేయడంతో తీవ్ర గాయలయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే... గోదావరిఖని మల్లిఖర్జున్‌నగర్‌కు చెందిన ఇరుగురాళ్ల సతీష్ అనే యువకుడు ఆదివారం రాత్రి తన హనుమన్‌నగర్‌లోని తన స్నేహితుని ఇంటి వద్దకు వచ్చాడు. అయితే అక్కడే ఉన్న హనుమాన్‌నగర్‌కు చెందిన కొందరు యువకులు ఇక్కడ ఎందుకు ఉన్నావ్‌రా.. అంటు సదురు యువకుడిపై ముకుమ్మడిగా దాడి చేసి బ్యాట్‌తో తలపై కొట్టడంతో తీవ్ర గాయలయిన యువకుడిని వెంటనే తన స్నేహితులు గోదావరిఖని శారధనగర్‌లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దింతో పరిస్థితివిషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. అక్కడ పరిక్షించిన వైద్యులు వెంటనే పరిస్థితి క్షిణించడంతో చికిత్స నిమిత్తం హైదారాబాద్‌కు తరలించారు. అయితే అదే కాలనీకి చెందిన ఓ ఇద్దరు యువకులు మద్యం మత్తులో రాత్రి హల్‌చల్ చేసినట్లు సమాచారం. అంతే కాకుండా పలువురిని ఇష్టం వచ్చినట్లు సైతం దూషించారని పలువురు ఆరోపిస్తున్నారు. దింతో విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చెరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సదురు యువకులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

కష్టపడినా ఫలితం లేదంటూ ట్యాంక్ ఎక్కిన యువకుడు

- తెలంగాణ ఉద్యమనేత కోరుకంటి రాకతో కథ సుఖాంతం


ట్యాంక్ ఎక్కిన దృశ్యం

గోదావరిఖని,జనవరి 01,మనంన్యూస్ : కష్టపడి పని చేసిన టీఆర్ఎస్ పార్టీలో తనకు ఎటువంటి ఫలితం లేదని ఓ యువకుడు ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన సంఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్‌లాల్‌నగర్‌లో సోమవారం చోటు చెసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.... గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన నీలి నందు అనే యువకుడు గతంలో టీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగంలో పని చేసాడు. అయితే పార్టీలో ఉన్న సమయంలో ఎంతో కష్టపడి పార్టీ కోసం పని చేసిన తనకు ఇప్పటి వరకు గుర్తింపు దక్కలేదని మనస్థాపం చెంది జవహర్‌లాల్‌నగర్‌లో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసాడు. దింతో విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమనేత కోరుకంటి చందర్ అక్కడికి చెరుకోని స్థానికుల, పోలీసుల సహాయంతో నందు కు నచ్చజెప్పి కిందకు దిచ్చారు. అనంతరం కోరుకంటి చందర్ యువకుడికి ఇలాంటి పనులు చేయవద్దని ఎంత కష్టపడిన పార్టీ కోసమే చేయాలని సూచించారు. దింతో కథ సుఖంతం కావడంతో అందరు అక్కడి నుండి వెళ్లిపోవడంతో కథ సుఖంతం అయింది.

కార్మికుల సూర్ఫితోనే ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యం

- ఆర్జీ-1 జీయం వి.విజయపాల్‌రెడ్డి

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ : మేడిపెల్లి ఓసిపి ఆర్జీ-1 లోని సైట్ ఆఫిస్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్జీ-1 జీయం విజయపాల్‌రెడ్డి హజరై ఆఫిస్‌లో కేక్ కట్ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...గత తొమ్మిది నెలలుగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు మేడిపెల్లి ఓసిపి ఉద్యోగులందరు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్బంగా వారికి అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇదే సూర్ఫితో పని చేయాలని ఉద్యోగులకు సూచించారు. నాణ్యత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభకంక్షలు తెలిపి ఆరోగ్య పరిక్షణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. సింగరేణి క్యాలేండర్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ యం. నరేందర్, ప్రాజెక్టు ఇంజనీర్ యాదయ్య, గని మేనేజర్ గోవింద, సేఫ్టి ఆఫిసర్ తిరుపతి సర్వే ఆఫిసర్ రాఘవేందర్ రావు, విజయ్, సందీప్‌తో పాటు తదితర అధికారులు పాల్గోన్నారు.


కేక్ కట్ చేస్తున్న జీయం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖనిలో అంబరాన్నంటిన సంబరాలు


నూతన సంవత్సర కేక్ ను కట్ చేస్తున్న పిల్లలు

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖనిలో నూతన సంవత్సరాల వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా వాడవాడలా కేక్ కట్ చేసి ఒకరినోక్కరు తినిపించుకున్నారు. ఆటాపాటలతో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు సంబరాలు జరుపుకున్నారు.

కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తిమ్మాపూర్ మనం న్యూస్:తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ చౌరస్తా వద్ద టీఆర్ఎస్ నాయకులు రైతులకు నిరంతర కరెంటును అందిస్తున్నందుకు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకనందం మాట్లాడుతూ టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గతంలో కూడా ఏ ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను అందించలేదని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకే దక్కిందని ,రైతులను ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకుంటుందని అన్నారు.

రైతులు కేసిఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్ల జోగిరెడ్డి,సర్పంచ్ చిందం కిష్టయ్య,రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఎల్ల బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు వేల్పుల మల్లయ్య,నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభకంక్షలు తెలిపిన జెడ్పీటీసీ

రామగుండం, జనవరి 01, మనంన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు సోమవారం రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి ముఖ్యమంత్రిని మర్యద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభకంక్షలు తెలిపారు.

పార్టీ అభివృద్ది కోసం, గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపార


కేసీఆర్‌ను కలసి పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం

పేలిన జియో ఫోన్

- తృటిలో తప్పిన ప్రమాదం.

కోనరావుపేట, డిసెంబర్ 1, మనం న్యూస్ : మండలంలోని కనగర్తి గ్రామానికి చెందని చంద్రా రెడ్డికి చెందిన జియో ఫోన్ పేలడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. బాధితుని ప్రకారం ... సోమవారం ఇంటి వద్ద మిత్రలకు నూతన సంత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సందర్బంగా ఒక్కసారిగా హిట్ అయి ఫోన్ మాట్లాడుతుండగానే చేతిలో పేలి, మంటలు లేచాయి. దీంతో తన రెండు చేతి వెళ్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఒక్కసారిగా ఫొన్ నుంచి మంటలు చేలరేగడంతో చంద్రారెడ్డి ఫొన్ అక్కడే పారేసి పరుగులు పెట్టాడు.


పేలిన జియో ఫోన్

బాధ్యతలు స్వీకరించిన ఎల్ఎమ్‌డి ఎస్సై వి.వెంకటేశ్వర్లు

తిమ్మాపూర్ మనం న్యూస్: కమిసనరేట్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతీ పిటీషన్‌ను ,పబ్లిక్‌లో ప్రెండ్స్ పోలీసుగా ఉంటూ ప్రతీ దరఖాస్తు దారునికి న్యాయం జరిగేలా చూస్తూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా స్టాపర్లను నిర్వహిస్తూ యాత్ పిల్లలకు యాక్సిడెంట్‌లు ,మద్యం సేవించి రోడ్ల మీద తిరగకుండా డ్రైవ్‌లు నిర్వహిస్తామని అన్నారు.బ్లూకోర్ట్‌ను గ్రామ గ్రామాన అందుబాటులో ఉంచుతామని బాధ్యతలు స్వీకరించిన ఎల్ఎమ్‌డి ఎస్సై వి.వెంకటేశ్వర్లు అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతీ పిటీషన్ దారు బయపడకుండా ఎవరి సహాయం అవసరం లేకుండా పిటీషన్ చేయవచ్చని ,తిమ్మాపూర్ ప్రజలందరికి అందుబాటులో ఉంటానని ,ప్రజలు కూడా దీనికి సహకరించాలని సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



బోయినపల్లి, జనవరి 1, మనం న్యూస్ః బోయినపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా శాతవాహన యూత్, చాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బోయినపల్లిలో...

బోయినపల్లి మండల ప్రజలకు ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటిసి కొనుకటి లచ్చిరెడ్డి, సర్పంచ్ సంబ లక్ష్మీరాజం, ఎంపీటీసీ పిట్టల రమేష్, సంది సంపత్, గుంటి శంకర్, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు



గన్నేరువరం జనవరి 01మనం న్యూస్: గన్నేరువరం మండలం మైలారం గ్రామంలోయువజన కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి పులి రామకృష్ణ గౌడ్,గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు నూకల ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంప వెంకన్న కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.గన్నేరువరం మండల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ,రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలని కోరుకుంటూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడూరి సురేష్ మైలారం మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కటుకం తిరుపతి,చిట్కూరి అనంతరెడ్డి, పురంశెట్టి బాలయ్య,రాజేశ్వరరెడ్డి,వరాల సత్తయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు గంప మహేష్,గాలిపెల్లి అంజి,గూడాల సురేష్, తదితరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువతి ఆత్మహత్య

మల్లాపూర్, జనవరి 01, మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన సంకోజీ మంగ (27) అనే యువతి ఆదివారం రాత్రి ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక పేదరికం వల్ల పెళ్లి కావడం లేదని తీవ్ర మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి రాజేశ్వరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దళితుల రిజర్వేషన్ దళితులకే

జగిత్యాల, జనవరి 01 (మనం న్యూస్)ః బాబా సాహెబ్ అంబేడ్కర్ అందించిన రిజర్వేషన్ ఫలితాలు అసలైన దళితులకే అందేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని దళిత రిజర్వేషన్ పరిరక్షణ సమితి కన్వీనర్ నక్క అశోక్ డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్‌లు దళితులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదిగేందుకు బాబా సాహెబ్ డాక్టర్ అంబెడ్కర్ ప్రసాదించిన వరం అని కొనియాడారు.కొద్ది మంది ప్రలోభాలకు లోనై ఇతర మతాల్లోకి మారి దళిత జాతిని చిన్నాభిన్నం చేస్తున్నారని, ఇలా బలవంతంగా మత మార్పిడిలు జరగకుండా చూసుకోవా లని, అలాంటి వారికి ఎలాంటి రిజర్వేషన్లు దక్కవని తెలిపారు.ఈసమావేశంలో కో కన్వీనర్‌లు పూడూరి శోభన్, బొల్లారపు రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు కె చంద్రశేఖర్, సిద్ద గంగారాజం, కొత్తూరి రవి, మల్లేశం, ఓరగంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రబీలో రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

-తెలంగాణ జాగృతి రైతు అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి

వెల్గటూర్, జనవరి 01 (మనం న్యూస్)ః అంగట్లో అన్నీ ఉన్నా, అల్లుడి నోట్లో శని ఉందన్నట్లు రబీలో రైతు పరిస్థితి మారిందని తెలంగాణ జాగృతి రైతు అధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ రెడ్డి అన్నారు.రబీ సాగు కోసం రైతులకు 24 విద్యుత్తు, ఎస్సారెస్పీ నీరు ఉన్నప్పటికి రైతుకు పెట్టుబడిలేక బ్యాంకర్లచుట్టూ తిరిగినా బ్యాంకర్లు రుణాలు రీ షెడ్యూల్ చేయడంలేదని ఆయన వాపోయారు. వెల్గటూర్ మండలంలోని రాజారాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికందే సమయంలో దోమ పోటు, అకాల వర్షాలు దెబ్బమీద దెబ్బతో రైతును తీరని దెబ్బతీశాయన్నారు.ఖరీఫ్‌లో రైతు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదన్నారు. ఖరీఫ్‌లో పెట్టుబడికి డబ్బులు లేక బ్యాంక్ లోన్ కోసం కాళ్ళరిగేలా తిరిగినా బ్యాంకర్లు ఇబ్బందులు పెట్టారేతప్ప ఋణాలు మాత్రం ఇవ్వలేదన్నారు.రబీకి ఎస్సారెస్పీ నీరు, 24 గంటల కరెంటు ఉంటేం లాభం, రైతుకు పెట్టుబడి లేనప్పుడని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయించి రబీలో రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

మార్క్‌ఫెడ్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్, జనవరి 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక టిఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భరతమాత విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా బాపురెడ్డి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకొని ఆయూరారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డబ్బా రాజరెడ్డి, గంగారాజం, సురేశ్‌రెడ్డి, సత్తార్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత 24 గంటల కరెంటు పట్ల రైతుల్లో ఆనందం

మెట్‌పల్లి టౌన్, జనవరి 01, మనం న్యూస్: రాష్ట్రంలో నేటి నుండి రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంటు సరాఫరా చేస్తుండడం పట్ల రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతులు ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారంపాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కెసిఆర్ రైతు పక్షపాతిలా వ్యవహరిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో కరెంటు కోతలకే పరిమితం కాగా కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకా వ్యవసాయంతోపాటు పరిశ్రమలకు కోతల్లేని కరెంటు ఇస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మార్గం గంగాధర్, నాయకులు బొడ్ల రాజరెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, గణేశ్, చెర్లపల్లి ఆనంద్‌గౌడ్, చిట్యాల క్రిష్ణబాబు, బొడ్ల లింగం, అంజయ్య, హరిచంద్రం తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు మేలు చేయడమే కేసీఆర్ సంకల్పం

-రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మల్లాపూర్, జనవరి 01, మనం న్యూస్: దేశానికి వెన్నెముక అయినా అన్నదాతకు అన్ని విధాలుగా ఆదుకొని మేలు చేయడమే సిఎం కెసిఆర్ సంకల్పమని మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయ కులు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆ ర్, ఎంపీ కవిత, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు స్థానిక భర త మాత కూడలి వద్ద వారు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్తుతో పాటు అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తు అం దించడం సంతోషదాయకమన్నారు. సిఎం కెసిఆర్‌కు ప్రజలు రుణపడి ఉంటా రన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డబ్బా రాజరెడ్డి, ఎంపిటీసీ మొరపు గంగా రాజం, ఎంఏ సత్తార్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, క్యాతం సురేశ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, గడ్డం శేఖర్, రాజశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘ భవనానికి నిధుల మంజూరు

మెట్‌పల్లి, జనవరి 01, మనం న్యూస్: పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవణం నిర్మాణం కోసం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన సంఘ భవన నిర్మాణానికి, బోరుబావికి అవసరమైన రూ 1.50 లక్షలకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మార్గం గంగాధర్, సంఘ నాయకులు బొడ్ల రాజరెడ్డి, చిట్యాల క్రిష్ణబాబు, లింగం, అంజయ్య, సుతారి హరి, చంద్రం, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్:రైతు సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాందవుడు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వోలం చంద్రమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు జనవరి 1వ తేది నుండి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలో పట్టణ కమిటి అద్యక్షులు ముత్యాల శివకుమార్‌తో పాటు కేసముద్రం విలేజి గ్రామ శాఖ అద్యక్షుడుకొల్లూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చంద్రమోహన్ మాట్లాడుతూ గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొత్తం చీకటిమయం అవుతుందని



కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

అన్నారని , నేడు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ దేశంలోని వివిద రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు.రైతు కో ఆర్డినేటర్ జాటోత్ హరీష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే విద్యుత్ తీగలపై దుస్తులు ఆరేసు కోవాల్సి వస్తుంది అన్నారని, నేడు దేశానికే బట్టలు తయారు చేసే పరిశ్రమ మన వరంగల్ జిల్లాలో నెలకొల్పుతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రతిఎక్షాలు తెలంగాణ అభివృద్ధి కోసం సహ కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ దామెరకొండ ప్రవీణ్, మండల కో ఆప్షన్ సభ్యులు నజీర్ అహ్మ ద్, మండల మాజీ అద్యక్షులు మోడెం రవీ ందర్ గౌడ్, గుంజపొడుగు కొమ్మన్న, మండల ఆర్గ నైజింగ్ సెక్రెటరీ నల్ల కిరణ్ కుమార్, వూరుగొండ శ్రీరాములు,ఆగె శ్రీనివాస్, రేనుకుంట్ల సుదాకర్,తరాల వెంకన్న, తోట సుదాకర్,సంకు శ్రీనివాస్ రెడ్డి,ఎస్.చంటి, కె.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్:తెలంగాణ రాష్ట్రంలో జనవరి 1వ తేది నుండి రైతులకు వ్యవసాయానికి నిరంతర ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉన్నామని కేసముద్రం స్టేషన్‌కు చెందిన రైతు జాటోత్ హరీష్ నాయక్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో వ్యవసాయానికి ఏడు,ఎనిమిది గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడంతో పంటలు ఎండిపోయి ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. రాత్రి సమయాలలో విద్యుత్ సరఫరా చేయడంతో చీకట్లో ఎంతో మంది రైతులు విద్యుధ్ఘాతానికి గురై మరణించారని అన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి వేరే స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నట్లయితే రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని రైతు హరీష్ నాయక్ తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తనకు ఉన్న ఆరు ఎకరాల భూమిలో గతంలో ఎప్పుడు పంటలు సక్రమంగా పండలేదని,ముఖ్యమంత్రి కెసిఆర్ దయ వల్ల నిరంతర విద్యుత్ సరఫరాతో



పంటు సవృద్ధిగా పండి తమ బతుకులు బాగుపడుతాయని అన్నారు.అన్నదాతల కలలు సాకారం చేస్తున్న కెసిఆర్ రైతుల హృదయాల్లో కలకాలం నిలిచిపోతారని హరీష్ నాయక్ అన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్ :పీపుల్ డెవలప్‌మెంట్ సొసైటీ సర్వీస్ అద్యక్షులు ,ప్రధాన కార్యదర్శి బనిశెట్టి వెంకటేష్, విజయ దంపతుల ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సంద ర్భంగా వెంకటేష్ ,విజయ మాట్లాడుతూ తనకు ఉన్నదాంట్లో ఎంతో కొంత నలుగురికి సహాయం చేయడంలోనే జీవితానికి సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన స్టాండును ప్రారంభించిన ఎస్ఐ

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్ : కేస ముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ద్విచక్రవాహన స్టాండును సోమవారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్టాండు వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోత్ వీరునాయక్,మోడెం రవీందర్ గౌడ్,రామడుగు వెంకటాచారి,మారం సమ్మిరెడ్డి,గంట దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడ,మనం న్యూస్ః నూతన సంవత్సర వేడుకలను మండల వాసులు ఘనంగా జరుపుకొన్నారు.పాత సంవత్సర మదిరాలను వదిలేస్తూ నూతన సంవత్సరానకి స్వాగతం పలికారు.అర్ధారాత్రి 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సతీష్ గౌడ్ కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.స్టేషన్ సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడకుండా నిరంతర నిఘా ఉండాలని సూచించారు.గురుకుల పాఠశాలలో విద్యార్ధినిలు కర్రలతో భారీ మంట పెట్టి నూతన సంవత్సరంను స్వాగతం పలికారు.పలు చెర్చ్‌లలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



పోలీస్ స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు

24 గంటల కరెంట్ వల్ల భూగర్భ జలాలు అడుగంటుతాయి



ఫోటోరైటప్ 01ః రాయిపెల్లి యాకయ్య, రైతు, పెద్దవంగర. : పెద్దవంగర, మనం న్యూస్ః నేటి నుంచి రైతుల వ్యవసాయానికి తెరాస ప్రభుత్వం 24 గంటల కరెంట్ అందిస్తుంది. ఇది కొంతమేరకు ఉపయోగంగా ఉన్నా ఎక్కువ మంది రైతులకు నష్టాన్ని కల్గిస్తుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో తక్కువ నీటి సౌకర్యం ఉన్నటువంటి బోరుబావులు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. 24 గంటలు బోరుమోటార్ ఆన్‌లో ఉండటం వలన మోటార్ శక్తిసామర్థ్యాలు పూర్తిగా దెబ్బతింటాయి. మోటార్ తొందరగా మరమ్మతుకు గురికావడంతో రైతులకు పెట్టిబడితో పాటుగా మోటార్ మరమ్మతుల ఖర్చు అధనం కానుంది. బావులల్లో ఊటనీరు ఊరటానికి అవకాశాలు తగ్గుతాయి. బోర్లు ఎక్కువగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనితో భూమి పొరలకు తూట్లు పడటం వలన భూ కంపాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. 9 గంటల కరెంట్ ద్వారానే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటి ఎన్నిక

కేసముద్రం,జనవరి 1,మనంన్యూస్: మండలంలోని నారాయణపురం గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అద్యక్షునిగా టి.రవీంద్రాచారి, కార్యదర్శిగా పి.రాజ్‌కుమార్,కోశాదికారిగా జి.బిచ్చును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేష్, పరమేష్ సురేష్ ,శ్రీను,మధు,ఉపేందర్, యాకూబ్,సంతోష్ ,గ ణేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటిల నిర్వహణ

కురవి,మనంన్యూస్ : మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి ,చెందిన బొడ్డుపల్లి మహేష్ గాయత్రి దంపతుల ఎకైక కుమారుడు భరణి గత సంవత్సరం ట్రాక్టర్ ప్రమాధంలో మరణించిన సంగతి విధితమే.ఆయన జ్ఞాపకార్ధంగా కుటుంబ సబ్యులు ఈ నెల 11,12,13 తేదీలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మహబూబాబాద్ మండలంలోని మాధవపురం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల వారు ఈ నెల 10వ తేదీ లోపు ఆటల నిర్వహకులను సంప్రదించాల్సిందిగా తెలిపారు.పోటిల్లో గెలు పొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.8,016 లతో పాటు షీల్డు,ద్వితీయా బహుమతి రూ.6,016 రూపాయలు,తృతియా బహు మతి రూ.5,016లు,చతుర్ధి బహుమతి రూ.4,016లతో పాటు షీల్డులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

24 గంటల విద్యుత్ పై రైతులు హర్షం

డోర్నకల్,మనంన్యూస్: వ్యవసాయ దారులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫర వాగ్దానం సోమవారం నుండి అమలులోకి రావటం టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గొర్ల సత్తిరెడ్డి జడ్పీటీసీ స్వరూపకోటిలింగం అన్నారు. ఇలాంటి భృహత్తర అవకాశం తెలంగాణలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో అమలు జరగటం లేదన్నారు. ఇలాంటి ఘనత సాధించిన కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. విద్యుత్‌పాటు వ్యవసాయ పెట్టబడులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తున్న కేసీఆర్‌కు రైతులు రుణపడి ఉంటారనితెలిపారు.

ప్రతి మనిషీ ప్రజాసేవ చేయాలి

డోర్నకల్,మనంన్యూస్ : ప్రతి మనిషీ తానూ సంపాదించిన దానిలో కొంత ప్రజాసేవాలకు అందించాలని, ప్రజలకు నిస్వార్ధ సేవ అందించేందుకు లయన్స్‌క్లబ్ మంచి పేరుప్రతిష్టాలను గడించిందని క్లబ్ అధ్యక్షులు అప్పరావు అన్నారు. ప్రతి మనిషీ తన సంపాదన కోసం నచ్చిన విధంగా ప్రయత్నిస్తుంటాడు. సంపాదించిన దానిలో కొంతమేరకు నీరుపేదలకు తోడ్పాటు అందించగలిగితే బాగుందని అన్నారు.

వన సంరక్షణ కోసం అటవీశాఖ కృషి



డోర్నకల్,మనంన్యూస్ : హరితహారం పథకం కింద రోడ్ల వెంట నాటిన మొక్కల పెంపుదలకు అటవీశాఖ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న దిజ ఉయ్యాలవాడ ఎక్స్‌రోడ్ నుండి ముల్కలపల్లి వరకు రోడ్ల వెంట నాటిన 3 మొక్కలకు సంరక్షించుకునేందుకు ట్యాంక్‌ద్వారా మొక్కమొక్కను నీటి సౌకర్యం కల్పిస్తున్నారు. దాంతో మొక్కల పెరుగుదలకు కూలీలతో మొక్కల పాదులయందు అడుగుమందులను చల్లిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యావేక్షణ జరిపిస్తున్నట్లు రేంజర్ సత్తయ్య తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు



డోర్నకల్,మనంన్యూస్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్లో సోమవారం ఆనం దో త్సహాలు వెల్లివిరి శాయి. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ పో లీస్ సిబ్బందితో కలిసి సీఐ ఏ.రాజయ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ నూతన సంవత్సరంలో అందరికి సుఖశాంతులతో వర్ధి ల్లాలని ఆకాంక్షించారు. కేక్ కట్ చేసిన అనంతరం హెడ్‌కానిస్టేబుల్ నుండి ఏఎస్‌ఐగా పదోన్నతి పొందిన కె.రమేష్,. యా సారయ్యలను సీఐ అభినందించారు.

ప్రగతి బాటపట్టిన పెద్ది శ్రేణులు

- కుటీరపరిశ్రమలపై ఆధారపడాలి...

- పల్లె ప్రగతి వరాలజల్లు కురిపించిన పెద్ది



పల్లె ప్రగతిలో మాట్లాడుతున్న పెద్ది



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేఖం చేస్తునప్న పెద్ది

దుగ్గొండి, జనవరి 1, మనం న్యూస్ : గ్రామీణ ప్రజల సమస్యలను లోతుగా తెలుసుకుని వారికి కావలసిన సకల సౌకర్యాలను కల్పించడానికని పకడ్బందీ వ్యూహంతో రాష్ట్రసివిల్ సప్లైచైర్మన్ పెద్ది. సుధర్శన్‌రెడ్డి పల్లెప్రగతి బాటపట్టి గ్రామాలాభివృద్దికి వరాల జల్లులు కురిపిస్తున్నారు.దీందో టిఆర్‌యస్ పెద్ది శ్రేణుల్లో మరింత ఉల్లాసభరితమైన ఊపులో బంగారుతెలంగాణకై ప్రగతి బాటలను చక్కబెడుతున్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేటగ్రామంలో పల్లె ప్రగతి బాట సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ నిదులకింద తిమ్మంపేట గ్రామానికి రూ.40 లక్షలు, నారాయణ తండాకి రూ.10 లక్షలు అభివృద్దికై మంజూరు చేస్తానన్నారు. ఈ అభివృద్దికి కేటాయించిన ఎస్‌డిఎఫ్ నిధిని 3నెలల్లో వినియేగించుకోవాలన్నారు. కుటీరపరిశ్రమలపై ఆధారపడ్డప్పుడే కుటుంబాలు ఆర్థికంగా భలపడతాయని మహిళలకు అవగాహన పరిచారు. నారాయణతండాకు బంజారాభవణ్ రూ.5 లక్షల వ్యయంతో నిర్మింపజేపిస్తానన్నారు. రైతుల కోసం 24 గంటల నిరంతర విధ్యుత్ సరపరాని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపిస్తున్నారన్నారు. కెసిఆర్ 4 లక్షల మందికి కళ్యాణలక్ష్మీని పంపిణీచేసారన్నారు. ఇప్పటికే తిమ్మంపేట గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూ రి చేయించానని పెద్ది అన్నారు.ఏదిఏమైనా పెద్ది గ్రామల్లో పెద్దమొత్తంగా వరాల జల్లులను కురిపిస్తు ఒడడంపట్ల ప్రజలు ఎంతయితే సంతోశాన్ని వ్యక్తం చేస్తున్నారో అంతేవిదంగా ఆ వరాల జల్లులు తొం దరగా అమలు జరిగితీరాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కారక్రమంలో టిఆర్‌యస్ మండలపార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనువాస్, సీనియర్ ముఖ్యానాయకులు మోడం.కోటి, మోడంవిద్యాసాగర్, ముదురకోల.క్రిష్ణ పాల్గొన్నారు.

పల్లెప్రగతికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలి



సమావేశంలో మాట్లాడుతున్న మచ్చిక

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట మండలంలో రెండో విడత చేపడుతున్న పల్లె ప్రగతికి భారీ సంఖ్యలో ప్రజలు హజరుకావాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని అర్ఆండ్ బి అతిది గృహంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 తారీకున చేపట్టె పల్లె ప్రగతికి ఇటుకాలపెల్లి, ముత్తోజీపేట, రాజుపేట గ్రామాలలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు హజరై వారి సమస్యలను రాష్ట్ర సివిల్‌సప్లైయ్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డికి వివరించాలన్నారు. కేసిఆర్ కన్న కలళలను దృష్టిలో పెట్టుకుని రైతాంగాన్ని రైతుల కష్టాన్ని గుర్తించి 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కేసిఆర్‌కు మండల పార్టీ అద్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఇటుకాలపెల్లి గ్రామంలో ఈనెల 4 నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎ ంపిపి భాదావత్ భద్రమ్మ, ఎంపిటిసి కట్ల సుధాకర్, సర్పంచు సున్నం కొమ్మాలు, ఎండి చాంద్‌పాష, బానోతు కిషన్‌నాయక్, దండిగ రమేష్, చిన్న బాబు, గోలి శ్రీనువాసరెడ్డి, రహమోద్దీన్,శ్రీను, రామాచారిలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామ పార్టీ ఎన్నిక





ఖానాపూర్, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని మంగళవారిపేట శివారు వేప చెట్టు తండా టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా భూక్య వెంకన్నను ఏకగ్రీవంగా మండల బిసి సెల్ అధ్యక్షుడు వల్లెపు శ్రీను ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ ఉపాధ్యక్షుడిగా దేవేందర్, సహాయ కార్యదర్శి దారావత్ బిచ్చనాయక్, కోశాధికారిగా తేజావత్ రెడ్యాలను ఎన్నుకున్నారు.నాజితండాలోమండలంలోని మంగళవారిపేట శివారు నాజితండా టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా భూక్య కిషన్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌నాయక్, నరేష్‌నాయక్, రాజునాయక్, వాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషిచేస్తా

నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్



క్యాలెండర్ అవిష్కరణలో చైర్మన్

నర్సంపేట, జనవరి 1 మనం న్యూస్ : నర్సంపేట పట్టణ ప్రజలు అన్ని వర్గాల వారిని అభివృద్దిచెందడానికి కృషి చేస్తానని నర్సంపేట నగరపంచాయతి చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని పద్మశాలి పంక్షన్ హాల్‌లో సోమవారం పద్మశాలి సంఘం రూపొందించిన 2018 కొత్త క్యాలెండర్‌ను అవిష్కరించారు. మార్కెండయకాలనీ అభివృద్దికి కృషి చేస్తానన్నారు. పద్మశాలి కులస్తులు సంఘటితంగా అభివృద్ది చెందడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, మునిగాల వెంకట్ రెడ్డి,బాల్నె సర్వేశం, కూచన శ్రీనువాసరావు, గుంటికిషన్, పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీనువాస్, మేర్గు వరక్ష్మి,కోటేశ్వర్, పర్శ శ్రీదర్, వెలుదండి స్వరూప, కోదాటి అనిత, సంగెంనర్సయ్య, కోదాటి వీరస్వామి, గడ్డం రాజేందర్, కోదాటి మోహనకృష్ణ,శంకరయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



నవాబ్‌పేట జనవరి 1,మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్దికి ప్రతిష్టాత్మకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు కూడా అభివృద్ది చెందాలనే భావనతో గ్రామస్థాయిలో కుట్టు మిషన్ కేంద్రాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించేలా శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. మండల కేంద్రంలోని స్తానిక మహిళలకు ఉపాది కల్పించేలా నెహ్రూ యువజన పథకం కింద కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనయ్య, మాజీ ఎంపీపీ మాడె మోని నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నల్లబెల్లి జనవరి 1 మనం న్యూస్:మండలంలోని రుద్రగుడెం గ్రామానికి చేందిన 5వ వార్డు సభ్యురాలు కౌడగాని ఉమ -ఉపెంధర్,లకిడె శీవాజి,గోపాల్ రావు,రవి,బాలాజీ లతోపాటు 20 కుటుంబాలకు చేందిన టిఆర్ఎస్ పార్టి కార్యకర్తలు సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మండలపార్టిలో చేరారు.ఈసందర్బంగా మాధవరెడ్డి మాట్లాడుతు అధికారంలో ఉన్న,లేకపోయిన కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిని కంటికి రెప్పల కాపాడుకుంటానన్నారు. కొత్తగా పార్టిలో చేరిన వారికి,వారి స్థాయిని బట్టి మండల మరియు నియోజకవర్గ స్థాయిలో పార్టి పధవులు ఇచ్చి వారి సేవలను పార్టికి వినియోగించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హింగె మురళి,స్థానిక మండల పార్టి అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వైనాల కార్తీక్,మండల యూత్ అధ్యక్షుడు వైనాల కార్తీక్,రుద్రగుడెం గ్రామా పార్టి అధ్యక్షుడు తిరుపతి,రాజి రెడ్డి,మాలోతు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సంగెం, జనవరి 1, మనంన్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలో రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు రైతులు, సమన్వయ కమిటీ సభ్యులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నందుకు ఆయన కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసం సాంబయ్య, ఎంపిటిసి పొన్నాల నర్సయ్య, నాయకులు కొడూరి సదయ్య, కమిటీ సభ్యులు సుధాకర్, రమేష్, కిష్టయ్య, బుచ్చిరెడ్డి, శ్రీను, లక్ష్మణ్‌రావు, స్వామి, కోర్నేలు, కుమారస్వామి, వార్డుసభ్యులు మల్లిఖార్జున్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

శాయంపేట, జనవరి 1, మనంన్యూస్ః మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావు సందర్శించి పరామర్శించారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సాయిజ్యోతి పాఠశాలలో ఘనంగా వేడుకలు

మఖ్తల్ జనవరి 1,మనం న్యూస్ః మఖ్తల్ పట్టణంలోని సాయిజ్యోతి పాఠశాలలో సోమవారం న్యూఇయర్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటయ్య మాట్లాడుతూ కొత్త ఏడాది ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపద్యాయులు నర్సింహులు, పవన్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

పోల్కంపల్లి గ్రామంలో బలిచక్రవర్తి నాటకం

వంగూరు, (మనంన్యూస్)జనవరి 01 : వంగూర్ మండలంలోని పొల్కంపల్లి గ్రామంలో నూతన సంవతసరం వేడుకల్లో భాగంగా డీజేపాటలతో కాకుండా తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా బలి చక్రవర్తి ఆట ద్వారా పోల్కంపల్లి గ్రామ ప్రజలను ఎంతగానో అనందింపచేశారు.

కార్మికుల పొట్టగొడుతున్న కాంట్రాక్టర్లు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 1, (మనం న్యూస్) : రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్టు అధికారు లు, కాంట్రాక్టర్ల దుర్నీతికి ఇది పరాకాష్ట. కాయ కష్టం చేసే కార్మికుల కష్టార్జితాన్ని సొమ్ము చేసుకు నేందుకు వీరు జంకడం లేదు. సంస్థ రికార్డుల్లో ఉ న్న వేతనానికి, ప్రస్తుతం చెలి ్లస్తున్న దానికి ఎంత మాత్రం పొంతన కుదరడం లేదు. 23 వేల వేత నానికి కేవలం 12,500 రూపాయాలు చెల్లి స్తున్న నిర్వాకం వీరిది. అధికార పార్టీ అండదండలున్నా యన్న సాకుతో కాంట్రాక్టు కార్మికుల వేతనాల్ని స్వాహా చేసేందుకు తెగబడడం అవినీతి దాహానికి అద్దంపడు తోంది. ఇంతటితో సరిపెట్టుకోని అధికా రులు, కాంట్రా క్టర్లు తాజాగా పని దినాలు పెంచ డానికి సిద్ధపడడం కార్మికులను కలవరానికి గురి చేస్తోంది. దీనపై **'మనం న్యూస్' ప్రత్యేక కథనం...**

రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో అధి కారులు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరి ుతన్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫేస్-2లో సాగుతున్న పనులకు సంబంధించిన అధికారులు తమను పట్టించుకోవడం లేదని కాం ట్రాక్టు కార్మికులు వాపోతున్నారు. ప్రస్తుతం ఈ ప నుల్ని అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధికి చెందినదిగా ఇక్కడ ప్రచారంలో ఉంది. ఈ నేప థ్యంలోనే కాంట్రాక్టర్ నియమించిన వ్యక్తులు ఇష్టారాజ్యంగా ప్రవరిస్తున్నారని స్థానికులు చెబుతున్నా రు. నిజానికి ఒక్కో కాంట్రాక్టు డంపర్ ఆపరేటర్‌కు 23,475 రూపాయాలు నెలసరి వేతనం చెల్లించా ల్సి ఉంది. సాక్షాత్తూ చెల్లిస్తున్నారని





సమాచారం. అయినప్పటికి ఉన్న ఉపాధి అవకాశం కోల్పోతుం దన్న భయాందోళనతో ఎవరూ ఈ విషయమై ప్రశ్నించడం లేదని తెలుస్తోంది. దీన్ని అసరాగా చేసుకొని కాంట్రాక్టర్‌కు చెందిన వ్యక్తులు మరింత తెగబడుతున్నారని అంటున్నారు. ఇంత జరిగిన సింగరేణి అధికారులు తమ వేతనాలను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 12,500 రూపాయాల వేతనం ఇస్తున్నా.. పీఎఫ్ (ప్రావిడెంట్ ఫండ్), ఈఎస్ఐ అమలు వర్తింప జేయడం లేదని బాధిత డంపర్ ఆపరేటర్లు వెల్లడి స్తున్నారు.

పని దినాల పెంపుకు యత్నాలు...

అరకొర వేతనాలు చెల్లిస్తున్నా రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్టులో పని దినాల పెంపుకు విశ్వయత్నా లు చేస్తున్నారని తెలుస్తోంది. సాధారణంగా దిన సరి కూలీలు 8 గంటల పాటు పని చేయాల్సి ఉం టుంది. సింగరేణి కాలరీస్ కార్మికులకు ఇదే పని గంటల్ని అమలు చేస్తున్నారు. కాగా ఓపెన్‌కాస్టులో ఓబీ వెలికితీత, ఇతరత్రా పనులకు కాంట్రాక్టు కార్మికుల్ని వినియోగంచుకుంటున్న సంగతి తెలి సిందే. కాంట్రాక్టు కార్మికుల చేత 8 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి రంగం సిద్ధం చే స్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింద. అసలే అరకొ ర వేతనాలు చెల్లిస్తున్న అధికారులు కాంట్రాక్టర్ల ఆ గడాలకు అడ్డుకుట్ట వేయలేక పోతున్నారన్న విమ ర్శలు ఉన్నాయి.

చెడిపోయినా నడపమంటున్నారు...

ఆర్కేపిలో ఓసిలో మరో అంశమై కార్మికులు క లత చెందుతున్నారు. ప్రాజెక్టులో వినియోగిస్తున్న డంపర్లు సైతం మంచి కండీషన్‌లో లేవని తెలు స్తోంది. కొన్ని కొన్న మరమత్తులు చేపట్టాల్సి ఉ న్నా.. కాంట్రాక్టర్ పట్టించు కోవడం లేదని అంటు న్నారు. రిపేర్ చేయాలని సూచించినా అవసం లే దు. మీరు పని చేయాల్సిందే అంటూ విధులకు పు రమాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



జగిత్యాల టౌన్, జనవరి 01 (మనం న్యూస్)ః ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు జగిత్యాల కలెక్టర్ డా॥ ఎ శరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.జగిత్యాల ఆర్డీఓ నరేందర్ కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపగా, జగిత్యాల జర్నలిస్టులు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పాత్రికేయుల స్థితి గతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్‌ను కలసిన వారిలో సీనియర్ పాత్రికేయుడు రంగారావుతో పాటు షఫి, వంశీ, తదితరులు ఉన్నారు.



ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఐ



ఎస్పీకి పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న సీఐ

వేములవాడ, జనవ రి 1, మనం న్యూస్ ః నూతన సంవ త్సరం సంద ర్బంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి వేముల వాడ సీఐ వెంకట స్వామి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.